శ్రీరామనవమి తిరుకల్యాణ మహోత్సవాలకు రండి..

ముఖ్యమంత్రి, మంత్రులకు భద్రాద్రి దేవస్థానం ఆహ్వానం

ముఖ్యమంత్రి, మంత్రులకు ఆహ్వాన పత్రికను అందిస్తున్న మంత్రి కొండా సురేఖ, ఆలయ ఈవో, వేద పండితులు

భద్రాచలం, మార్చి 23: భద్రాద్రి జిల్లా భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరుగనున్న శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాలకు హాజరుకావాలని ఆలయ ఈవో రమాదేవి, వేద పండితులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ఆదివారం ఆహ్వానపత్రికలు అందజేశారు. అనంతరం వేదపండితులు వారికి వేదాశీర్వచనాలు అందజేశారు. అనంతరం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. భద్రాద్రి దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్య నిత్య కల్యాణం

భద్రాచలం, మార్చి 23: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధ్రువమూర్తులకు అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న సంగారెడ్డి ఎస్పీ

రామయ్య సన్నిధిలో సంగారెడ్డి ఎస్పీ పరితోజ్ పంకజ్

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోజ్ పంకజ్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడి, ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించగా అర్చకులు ఆయనకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, శ్రీఅభయాంజనేయస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

రామయ్యకు కోటి గోటి తలంబ్రాలు సమర్పన

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో రామయ్య కల్యాణానికి తలంబ్రాల్లో ఉపయోగించే కోటి గోటి తలంబ్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామానికి చెందిన భక్తరామదాసు భక్త మండలి భక్తులు ఆదివారం స్వామివారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు స్వాగతం పలకగా పెద్ద ఎత్తున కోటి గోటి తలంబ్రాలను పూజల అనంతరం స్వామివారికి సమర్పించారు.

పర్ణశాల రామయ్యను దర్శించుకున్న జడ్జి శివనాయక్

పంచవటి కుటీరం వద్ద జడ్జి శివ నాయక్

పర్ణశాల, మార్చి 23: భద్రాచలం జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వాంకుడోత్ శివనాయక్ ఆదివారం పర్ణశాల రామయ్యను దర్శించుకున్నారు. స్వామివారికి అర్చన నిర్వహించిన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనాన్ని చేశారు. పర్ణశాల కుటీరం, నారచీరెల ప్రాంతం సందర్శించారు. ఆయన వెంట ఆలయ ఇన్‌చార్జి అనీల్‌కుమార్, అర్చకులు శ్రీనివాస రామానుజం, దుమ్ముగూడెం ఎస్సై గణేశ్ ఉన్నారు.

'చంద్రుకుంట'కు తీరిన నీటి కష్టాలు

చుంచుపల్లి, మార్చి 23: 'బిందె నిండాలంటే.. అరగంట ఆగాల్సిందే' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని పెనగడప పంచాయతీ చంద్రుకుంట గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్లు లీక్ అవుతుండడంతో గ్రామస్తులకు నీటి కష్టాలు వచ్చాయి. సింగరేణి ఏర్పాటు చేసిన సోలార్ బోరు సిస్టం కూడా పనిచేయడం లేదు. దీనిపై 'నమస్తే'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ సీఈ కె.శ్రీనివాస్, ఈఈ నళిని, డీఈ సత్యసాయి, ఏఈలు శ్యామ్‌గుప్త, వసంత కుమారి, పంచాయతీ అధికారి డి.హనుమంతు కలిసి ఈ గ్రామానికి ఆదివారం ఉదయం చేరుకున్నారు. మరమ్మతులు చేయించి, చంద్రుకుంట వాసుల నీటి కష్టాలు తీర్చారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

దుమ్ముగూడెం, మార్చి 23: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని తహసీల్దార్ కార్యాలయంలో 83 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదివానం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మామిడి అశోక్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తెల్లం సీతమ్మ, ఆర్ఐ వెంకటేశ్వర్లు, మట్టా శివాజీ, కుంజా శ్రీను, లంకా అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

PLOT FOR SALE

★విజయవాడ హైవే చౌటుప్పల్ దగ్గర RRRకు ఆనుకుని ఉన్న HMDA వెంచర్‌లో 167 గ॥ 22 లక్షలు మాత్రమే. ఫ్రీ రిజిస్ట్రేషన్. 9154102338.
NT-331068

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో.. ముగ్గురి దుర్మరణం

- భద్రాద్రి జిల్లా దమ్మపేట మండలంలో ఘటనలు
- బైకును డీసీఎం ఢీకొట్టిన ప్రమాదంలో తల్లీకొడుకు మృతి
- లారీ, డీసీఎం ఢీకొన్న మరో ఘటనలో డీసీఎం డ్రైవర్ మృత్యువాత
- ఇదే ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్రగాయాలు

క్షతగాత్రులను 108లో తరలిస్తున్న దృశ్యం

దమ్మపేట రూరల్/ దమ్మపేట, మార్చి 23: దమ్మపేట మండలంలో ఆదివారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం చెందాడు. బైకును డీసీఎం ఢీకొట్టిన ప్రమాదంలో తల్లీకొడుకు మృతిచెందారు. లారీ, డీసీఎం ఢీకొన్న మరో ఘటనలో డీసీఎం డ్రైవర్ మృత్యువాత పడ్డాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఆంధ్రాలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన అరిసెపల్లి కృష్ణ (55), అతడి తల్లి సరస్వతి (75) కలిసి బైక్‌పై అశ్వారావుపేట మండలం నారంవారిగూడెంలోని బంధువుల ఇంటికి వెళ్తున్నారు. గాంధీనగరం శివారుకు చేరుకోగానే.. ఎదురుగా సత్తుపల్లి వైపు నుంచి వేగంగా వచ్చిన డీసీఎం ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కృష్ణ, సరస్వతి ప్రమాద స్థలంలోనే మృతిచెందారు. వీరిని ఢీకొట్టిన డీసీఎం మాత్రం ఆగకుండా వెళ్లిపోయింది. ఘటనా స్థలాన్ని పరిశీలించిన దమ్మపేట ఎస్ఐ సాయికిశోర్‌రెడ్డి పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేరే ప్రమాదంలో మరో డీసీఎం డ్రైవర్..

దమ్మపేట మండలంలోని ముష్టిబండ గ్రామశివారులో ఖమ్మం – అశ్వారావుపేట జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఓ లారీ, డీసీఎం ఢీకొన్నాయి. ఈ ఘటనలో డీసీఎం డ్రైవర్ మృతిచెందాడు. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. మృతుడు నాగాలాండ్‌కు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో వాహనాలు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

నేడు కలెక్టరేట్‌లో 'ప్రజావాణి'

కొత్తగూడెం టౌన్, మార్చి 23: కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ రాతపూర్వక అర్జీలను ఇవ్వవచ్చని పేర్కొన్నారు. ఉదయం 10.00 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, మార్చి 23: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు. గిరిజనులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేయాలని కోరారు.

సింగరేణిలో పోస్టుల భర్తీకి పరీక్ష

కొత్తగూడెం సింగరేణి, మార్చి 23: సింగరేణిలో చార్జ్ హ్యాండ్ మెకానికల్, టీ అండ్ ఎస్ గ్రేడ్–సీ, వెల్డర్ ట్రైనీ కేటగిరి–1 పోస్టుల భర్తీకి అంతర్గత అభ్యర్థులకు ఆదివారం స్థానిక మహిళా డిగ్రీ కాలేజీలో రాత పరీక్షను అధికారులు నిర్వహించారు. చార్జ్ హ్యాండ్–20 ఖాళీలకు 56 మంది, వెల్డర్ ట్రైనీ–14 ఖాళీలకు 31 మంది పరీక్ష రాశారు. జీఎం (విజిలెన్స్) ప్రసాదరావు, జీఎం (పర్సనల్) బెనెడిక్ట్ నికోలస్ పర్యవేక్షించారు.

శెట్టిబలిజ సంఘం కమిటీ ఎన్నిక

కొత్తగూడెం సింగరేణి, మార్చి 23: తెలంగాణ శెట్టిబలిజ సంఘం మండల నూతన కమిటీని ఆదివారం జరిగిన సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా సప్పిడి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మొల్లేటి రాము, కోశాధికారిగా దొంగ వెంకటరమణ, గౌరవాధ్యక్షుడిగా గుత్తుల సాగర్ ఎన్నికయ్యారు.

ఎంసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన

బూర్గంపహాడ్, మార్చి 23: మండలంలోని సారపాక బ్రిలియంట్ జూనియర్ కళాశాలలో విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఎంసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు 103 మంది మోడల్ పరీక్షకు హాజరయ్యారని కళాశాల నిర్వాహకులు బీఎన్ఆర్ తెలిపారు. ఎంసెట్ మోడల్ పరీక్ష ఫలితాలు మార్చి 26న తెలుపుతామన్నారు.

కార్మికులకు అన్యాయం చేస్తున్న మోదీ ప్రభుత్వం

బూర్గంపహాడ్, మార్చి 23: కార్మిక చట్టాలను మార్పు చేసి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేస్తున్నదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు అన్నారు. ఆదివారం బూర్గంపహాడ్‌లో జరిగిన ఫిమాకేం వర్కర్స్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లు మార్పు తో 8 గంటల పనిని 12 గంటలకు మార్పు చేసి పర్మినెంట్ జాబ్స్‌లు లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కార్మికులు ప్ర శ్నించే హక్కు లేకుండా ప్రభుత్వ విధానాలున్నాయని, ఆ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాడారి వెంకటేశ్వరరావు, వేల్పుల మల్లికార్జున్, బర్ల వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటేశ్వర్లు, సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి వంటపాత్రలు అందజేత

మణుగూరు టౌన్, మార్చి 23: రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సీఏ సహకారంతో రాష్ట్రంలోని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు మధ్యాహ్న భోజన సిబ్బందికి ఆదివారం స్థానిక ఎంఆర్‌సీ భవన్‌లో వంట పాత్రలు అందజేశారని ఎంఈవో తెలిపారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రారంభించిన మంత్రి

డబుల్ ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి

భద్రాచలం, మార్చి 23: నిరుపేదల సొంతింటి కలసాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాచలం ఏఎంసీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న 117 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను రూ. 7.36కోట్లతో మరమ్మతులు చేయించి లబ్దిదారులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టడానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ. 387కోట్లు మంజూరు చేశారన్నారు. భద్రాచలంలో ఎక్కడపడితే అక్కడ చెత్తపడేయకుండా డంపింగ్‌యార్డులోనే చెత్తను వేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఆదివారం మనుబోతుల చెరువు వద్ద రూ.1.40కోట్లతో కొత్తగా నిర్మించిన డంపింగ్‌యార్డును మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్‌తో కలిసి పొంగులేటి ప్రారంభించారు. దేవస్థానం వద్ద ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం ట్రైబల్ మ్యూజియంను పొంగులేటి సందర్శించారు. శ్రీరామనవమికి సీఎంచే మ్యూజియం ప్రారంభానికి ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, ఏపీవో డేవిడ్‌రాజ్, సీఈవో నాగలక్ష్మి, డీఆర్‌డీవో విద్యాచందన, డీడీ మణెమ్మ, ఈఈ చంద్రశేఖర్, జిల్లా, యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో మొక్కలు పెంచుదాం

మన ఆరోగ్యం మన చేతుల్లోనే..

కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

మాట్లాడుతున్న కలెక్టర్

కొత్తగూడెం టౌన్, మార్చి 23 : ప్రతి ఒక్కరూ ఇండ్లల్లో మొక్కలు పెంచుకొని మన ఆరోగ్యాలను మనమే కాపాడుకుందామని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. ఆదివారం ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభల్లో ఆయన మాట్లాడారు. మనకున్న మెడిసినల్ ప్లాంట్స్, కూరగాయల మొక్కలు, ఆకుకూరలను అపురూపంగా మనం ఇంటిపట్టున పెంచుకుంటే పురుగుమందులు లేని ఆహారం తినవచ్చని, తద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు. ప్రకృతి కవి జయరాజు మాట్లాడుతూ గ్రీన్ ప్రపంచాన్ని నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ మొదట మనం మారాలని, మనం మారితేనే మన ఊరు మారుతుందని, దీంతో జిల్లా, ఆ తర్వాత దేశం, ప్రపంచం మారిపోతుందని చెప్పారు. ఆశ్రమం కో ఆర్డినేటర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ సృజనాత్మకతతో అడవిని నిర్మించిన నిర్మాత దుశర్ల సత్యనారాయణ, డాక్టర్ అనీల్‌కుమార్ తంబరేణి, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, రిటైర్డ్ జీఎం వెంకటేశ్వర్లు, అనువంశిక వైద్యులు లక్ష్మణ స్వామి, ఏజీఎం గోనె శ్రీకాంత్, నాచురోపతి ప్రాక్టీషనర్ టూమట్ల వెంకన్న పాల్గొన్నారు.

మందుపాతర పేల్చి.. కాల్పులు జరిపారు

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దుశ్చర్య

ఇద్దరు జవాన్లకు గాయాలు

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మార్చి 23: చత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. జవాన్లు వెళుతున్న వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మందుపాతర పేల్చారు, కాల్పులు కూడా జరిపారు. ఆ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఆదివారం ఇది జరిగింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో జవాన్లు సెర్చింగ్ ఆపరేషన్ పూర్తి చేసుకుని వాహనంలో తిరిగి వెళ్తున్నారు. నేషనల్ హైవే–63పై గోర్ల వద్ద మావోయిస్టులు అప్పటికే మందుపాతర అమర్చారు. జవాన్ల వాహనం దగ్గరకు రాగానే మందుపాతర పేల్చారు. ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడికి సమీపంలో మాటు వేసిన మావోయిస్టులు.. గాయపడిన ఆ జవాన్లపై కాల్పులు జరిపారు. మిగతా జవాన్లు వెంటనే తేరుకుని, ఎదురు కాల్పులకు దిగడంతో మావోయిస్టులు పారిపోయారు. క్షతగాత్రులైన ఇద్దరు జవాన్లను సహచరులు హుటాహుటిన జిల్లా కేంద్రానికి తరలించారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘటనతో ప్రజలంతా భయాందోళనకు గురయ్యారు. ఆ ప్రాంతానికి భద్రతా దళాలు భారీగా చేరుకుని, ముమ్మరంగా గాలింపు చేపట్టాయి.

ఛత్తీస్‌గఢ్‌లో 22మంది మావోయిస్టులు లొంగుబాటు

ఆరుగురిపై రూ.11లక్షల రివార్డు

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మార్చి 23: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ విషయాన్ని బీజాపూర్ పోలీస్ అధికారులు ఆదివారం వెల్లడించారు. వారు తెలిపిన వివరాలు.. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై అసంతృప్తితో ఉన్న 22 మంది మావోయిస్టులు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు నిర్వహిస్తున్న 'నియత్ నెల్ల నార్' కార్యక్రమానికి ఆకర్షితులై బీజాపూర్ పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఆరుగురిపై రూ.11లక్షల రివార్డు ఉంది. వీరిలో తెలంగాణ క్యాడర్‌కు చెందిన మావోయిస్టులతో పాటు 1వ, 9వ ప్లాట్లున్లకు చెందిన సభ్యులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటి వరకు 107 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఎదురు కాల్పుల్లో 82 మంది మృతి చెందారు. 143 మంది అరెస్టయ్యారు.

రేపు హమాలీ యూనియన్ల విలీన సభ

మాట్లాడుతున్న కొక్కు సారంగపాణి

టేకులపల్లి, మార్చి 23: హైద్రాబాద్‌లో మంగళవారం జరుగనున్న ఐఎఫ్‌టీయూ అనుబంధం రెండు హమాలీ యూనియన్ల విలీన సభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం టేకులపల్లిలో హమాలీ ముఠా అడ్డా వద్ద బోడ మంచా అధ్యక్షతన కార్మికులతో నిర్వహించిన ప్రచార సభలో ఆయన మాట్లాడారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో పాలకులు వైఫల్యం చెందారని విమర్శించారు. కార్యక్రమంలో తెలంగాణ హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బోడ మంచా, గుగులోత్ నాగేశ్వరరావు, గుగ్గిళ్ల శంకర్, చంద్రు, లచ్చు, సురేందర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

పాల్వంచ: చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఐ నాయకులు

పాల్వంచ, మార్చి 23: స్వాతంత్ర్య సమర యోధులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వర్ధంతి సందర్భంగా ఆదివారం పాల్వంచలో వారి చిత్రపటాలకు సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, మాస్‌లైన్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముత్యాల విశ్వనాథం, ఉప్పుశెట్టి రాహుల్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఇట్టి వెంకట్రావ్, శనిగరపు శ్రీనివాసరావు, గోనెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో..

దమ్మపేట, మార్చి 23: సీపీఐ–ఎంఎల్ (మాస్‌లైన్) కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చిత్రపటాల వద్ద నాయకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. రక్కోల అనిల్‌కుమార్, నాగమణి, సుజాత, జుంజునూరి నాగరాజు, పిచ్చయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. దమ్మపేటలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వేషధారణలో ఉరితాడుతో కనిపించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంలో..

భద్రాచలం, మార్చి 23: పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శివప్రశాంత్, రామ్‌చరణ్, నాయకులు పాల్గొన్నారు.

ఆళ్లపల్లిలో..

ఆళ్లపల్లి, మార్చి 23: ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాలను జరుపాలని పీవైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చింతా నరసింహారావు, పర్శిక రవి అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు శేఖర్, లాజర్, బన్సిలాల్, చిరంజీవి, వీరన్న, రమేశ్ పాల్గొన్నారు.

ఇల్లెందులో కాగడాల ర్యాలీ

ఇల్లెందు, మార్చి 23: భగత్‌సింగ్, రాజ్ గురుదేవ్, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జగదాంబ సెంటర్ నుంచి సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం కాగడాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం, మార్చి 23: సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవన్‌లో భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. తొలుత దేశనాయకులు చిత్రపటాలకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో మర్మం చంద్రయ్య, చిలకమ్మ, కొమరం చంటి, కల్లూరి దేవి, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, తాతారావు, సిల్వకుమార్, అచ్చిరాజు, మడకం మహేంద్రనాథ్, శ్రీనివాసరావు, మడకం లక్ష్మి పాల్గొన్నారు.

తెలుగు వర్సిటీకి పేరు మార్పు పునరాలోచన చేయాలి

నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

మణుగూరు టౌన్, మార్చి 23: తెలుగు వర్సిటికీ పేరు మార్పు పునరాలోచన చేయాలని, ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీయ వద్దని, తెలుగు వర్సిటికీ పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మణుగూరులో పొట్టి శ్రీరాములు విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు బండారు నర్సింహారావు, చిట్టలూరి రమేశ్ బాబు, మిట్టపల్లి శ్యాం, చిట్టూరి శేషుబాబు, సముద్రాల కృష్ణమూర్తి, దోసపాటి ధర్మయ్య, దింటకుర్తి బ్రహ్మయ్య, చిత్తలూరి ఉమ, చిట్టూరి నాగరత్న, మణి, కొత్త ఇందుమతి, కొత్తగుండ్ల రాంచందర్‌రావు, కడవెండి విశ్వనాథ్ గుప్తా, సాయి, సుగ్గల ఇందుమతి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో జిల్లాకు పతకాలు

కొత్తగూడెం టౌన్, మార్చి 23: హైదరాబాద్‌లో తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా అథ్లెట్లు 20 మంది పాల్గొని, ఐదు పతకాలు సాధించారు. ఇందులో స్వర్ణ పతకం–1, రజత పతకాలు–2, కాంస్య పతకాలు–3 ఉన్నాయి. విజేతలను జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ రెడ్డి, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ మహిధర్, కోచ్‌లు నాగేందర్, మల్లికార్జున్, గిరి